బహిరంగ ప్రకటన
4వ అదనపు జిల్లా జడ్జ్ కోర్టు, మహబూబ్‌నగర్.
ఓ.ఎస్.నె. 19/2015

బిట్వీన్:
శ్రీ కొత్త చెన్నయ్య మరియు ఇతరులు ...వాది
మరియు
శ్రీ కొత్త సత్యనారాయణ మరియు ఇతరులు ...ప్రతివాదులు

పై కేసును శ్రీ కొత్త చెన్నయ్య మరియు ఇతరులు సత్యనారాయణ మరియు ఇతరులు జడ్చర్ల గ్రామ శివారులోని సర్వే నెం.356లో విస్తీర్ణము ఎ॥ 1-20 గుం॥ల భూమిపై భాగపరిష్కారం గురించి సివిల్ దావా ఓ.ఎస్.నెం 19/2015 కేసు వేయడం జరిగినది. ఇట్టి కేసులో ప్రతివాదులుగా చేర్చబడిన 1) శ్రీమతి వెంకటమ్మ భర్త కీ.శే. కృష్ణయ్య, నివాసము: ఇంటి నెం. 13-4-592/16/1, గంగపుత్రనగర్, జియాగూడ, ఆసిఫ్‌నగర్, కార్వాన్ సహు, హైద్రాబాద్, 2) జిల్లెల అప్రమత్త రెడ్డి భర్త అశోక్ రెడ్డి, నివాసము: ఇంటి నెం. 8-3-949/1/1/బి, ఫ్లాట్ నెం.203, సనలి హెవెన్స్ అపార్ట్‌మెంట్, నాగార్జునసాగర్ రోడ్, హైద్రాబాద్, 3) శ్రీ బొక్క సాయిసంతోష్‌రెడ్డి తండ్రి బొక్క గోవర్ధన్‌రెడ్డి, నివాసము: ఇంటి నెం.2-2-1125/1/ఎ, న్యూ నల్లకుంట, నరసింహబస్తి, హైద్రాబాద్, 4) శ్రీ బుజ్జగొని సుదర్శన్ గౌడ్ తండ్రి బుజ్జగొని చెన్నయ్య గౌడ్, నివాసము: ఇంటి నెం. 348/1 అంజయ్యనగర్, జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్ మండలము, రంగారెడ్డి జిల్లా పై వారిని ప్రతివాదులుగా చేర్చడం జరిగినది. పై వారికి కోర్టు ద్వారా సమన్స్ మరియు నోటీసులు అందకపోవడం వల్ల కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా పై కనబర్చిన ప్రతివాదులకు తెలియజేయడం ఏమనగా పై కేసు నందు తమరు ప్రత్యేకంగా గాని తాము నియమించుకున్న న్యాయవాది ద్వారా గాని ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా పైన తెలిపిన కోర్టు వారి ముందు తేది:22-01-2024నాడు ఉదయం 10:30 నిం॥లకు హాజరు కావాల్సిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయనైనది. కావున బహిరంగ ప్రకటనను పురస్కరించుకొని తేది 22-01-2024 నాడు కోర్టు ముందు హాజరు కాగలరని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
తేది :14-01-2024

విశ్వేశ్వర్ జె., అబ్దుల్ కరీం, అడ్వకేట్స్
సూపర్ ఫంక్షన్‌హాల్ దగ్గర, బాదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా, సెల్: 8008333812

రూ. 4 లక్షలు ఇవ్వకపోతే..

బంజారాహిల్స్, జనవరి 13: నాకు వెంటనే రూ.4 లక్షలు ఇవ్వకపోతే నీ ఫోన్ నంబర్ ఆన్‌లైన్‌లో పెట్టి సెక్స్ వర్కర్ అని ప్రకటన ఇస్తానంటూ.. బెదిరింపు కాల్స్ చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని గౌరీ శంకర్ కాలనీకి చెందిన వ్యాపారి మహ్మద్ తౌసిఫుద్దీన్‌కు ఇటీవల గుర్తు తెలియని వ్యక్తి ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. దీంతో ఆందోళనకు గురైన బాధితుడు శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఐపీసీ 506 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న నగర సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి

సాయుధ బలగాలదే కీలక పాత్ర

నగర సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి

సిటీబ్యూరో, జనవరి 13(నమస్తే తెలంగాణ) /చార్మినార్: తెలంగాణ రాష్ట్ర రాజధానికి కల్పిస్తున్న భద్రతలో కీలక పాత్ర (ఆర్మ్‌డ్ రిజర్వ్ ఫోర్స్) సాయుధ బలగాలదేనని, నగరానికి ప్రత్యేక బలం వారేనని నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేట్ల బుర్జ్‌లోని సాయుధ దళ విభాగం, శిక్షణ కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. అనంతరం, పేట్ల బుర్జ్ పోలీసు మైదానంలో వివిధ విభాగాలకు చెందిన పోలీసు బలగాలు నిర్వహించిన సెర్మోనియల్ పరేడ్‌ను వీక్షించి, సీపీ వారిని ప్రశంసించారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ 1932లో అఫ్జన్ సిటీ పోలీస్ సాయుధ వ్యవస్థగా పురుడు పోసుకున్న నగర సాయుధ దళాల వ్యవస్థ నేడు అంచెలంచెలుగా రూపాంతరం చెంది, నగరంలో శక్తివంతమైన పోలీసు ఫోర్స్‌గా మారిందన్నారు. వీఐపీల భద్రత విషయంలో సీఎస్‌డబ్ల్యూ విభాగం వారు ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని, ప్రధాన పండుగలు, వేడుకల్లో ప్రజల భద్రత దృష్ట్యా సరైన విధంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వెల్ఫేర్ విషయంలో మహిళా పోలీసులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, అంతే కాకుండా హోమ్ గార్డ్ ఆఫీసర్స్, ఎస్‌పీఓలకు కూడా వెల్ఫేర్ విషయంలో వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ వి.సత్యనారాయణ, అన్ని విభాగాలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా కారుపెట్టి..

బంజారాహిల్స్, జనవరి 13: రోడ్డుపై ట్రాఫిక్‌కు అడ్డంకులు కలిగించేలా కార్లను పెట్టడంతో పాటు తొలగించాలని చెప్పిన ట్రాఫిక్ పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ప్రముఖ మార్బుల్ వ్యాపారులపై జూబ్లీహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.., కమలాపురి కాలనీలోని ప్రధాన రహదారిపై అక్రమ పార్కింగ్‌లతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదులు రావడంతో బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దీనిలో భాగంగా కమలాపురి కాలనీ ప్రధాన రహదారిపై ఉన్న ఉత్సవ్ మార్బుల్స్ ఎదురుగా అడ్డంకులకు కారణమైన మూడు కార్లను తొలగించాలని నిర్వాహకులను బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అయితే, వారి మాటలు వినకపోవగా ఉత్సవ్ మార్బుల్స్ యజమానులు వివేక్ కొఠారి, అమన్ కొఠారి, మహవీర్ కొఠారి ట్రాఫిక్ పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. అంతటితో ఆగకుండా వీడియోలు తీస్తూ మీ సంగతి తేలుస్తామంటూ హెచ్చరించారు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్‌కు అడ్డంకులు కలిగించడంతో పాటు దురుసుగా ప్రవర్తించిన నిందితులపై చర్యలు తీసుకోవాలంటూ ట్రాఫిక్ సీఐ హరి ఇచ్చిన ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ పోలీసులు వారిపై ఐపీసీ 341,186 రెడ్‌విత్ 34 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, నిందితులు వివేక్ కొఠారి, అమన్ కొఠారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

ట్రాక్టర్ ట్రాలీలను ఎత్తుకుపోయి.. అమ్మేసి...

సిటీబ్యూరో, జనవరి 13(నమస్తే తెలంగాణ): ట్రాక్టర్ ట్రాలీలను దొంగిలిస్తూ తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.20 లక్షల విలువ చేసే 12 ట్రాక్టర్ ట్రాలీలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ మేరకు రాచకొండ కమిషనరేట్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు కేసు వివరాలను వెల్లడించారు. నల్గొండ జిల్లా, మర్రిపల్లి గ్రామానికి చెందిన సంపంగి మహేష్(24), అదే జిల్లా చారాల గౌరారం గ్రామానికి చెందిన ఒర్సు వెంకన్న(27) వృత్తి రీత్యా దినసరి కూలీలు. వచ్చే కూలీ డబ్బులు సరిపోకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహేష్ దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని తన బంధువైన వెంకన్నకు తెల్పడంతో అందుకు అతను కూడా అంగీకరించాడు. ఈ క్రమంలో ఇరువురు కలిసి చుట్టుపక్కల గ్రామాలలో నిర్మానుష్య పంట పొలాల్లో పార్క్‌చేసి ఉన్న ట్రాక్టర్ ట్రాలీలను దొంగిలించడం ప్రారంభించారు. ఈ విధంగా దొంగిలించిన ట్రాలీలను మార్కెట్‌లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా మడుగుల్ గ్రామానికి చెందిన కొప్పుల చెన్నయ్య తన వ్యవసాయ బావి వద్ద పార్క్‌చేసిన ట్రాక్టర్ ట్రాలీ కనిపించకుండా పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ట్రాక్టర్ ట్రాలీలను సంపంగి మహేష్, వెంకన్నలు దొంగిలించినట్లు గుర్తించి అరెస్టు చేశారు. వీరిపై గతంలో వివిధ పోలీసు స్టేషన్‌లలో 12 కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహేశ్వరం డీసీపీ డి.సునీతారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేఎస్ రావు, మాడుగుల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఓవర్ టేక్ చేశాడని.. కారు అద్దాలు ధ్వంసం

నిందితులను పట్టుకున్న మధురానగర్ పోలీసులు

వెంగళరావునగర్, జనవరి 13: బైకుల్ని ఓవర్ టేక్ చేశాడనే అక్కసుతో కారు డ్రైవర్ పై ద్విచక్ర వాహన చోదకులు దాడికి పాల్పడి కారు అద్దాలను పగుగొట్టి సెల్ ఫోన్‌ను లాక్కొని ఉడాయించారు. 24 గంటల్లోపే కేసును పోలీసులు ఛేదించారు. ఎస్సై ఉదయ్ తెలిపిన వివరాల ప్రకారం, క్యాబ్ కారు డ్రైవర్ డి.బలవర్ధన్ రెడ్డి(40) శుక్రవారం తెల్లవారుజామున తన కారులో ప్రయాణికుడు ఈశ్వర్ రెడ్డిని ఎక్కించుకుని మధురానగర్‌కు బయలుదేరారు. కారు యూసుఫ్‌గూడ బస్తీ వద్దకు వచ్చేసరికి రెండు బైకులపై వచ్చిన బల్కంపేట బీజేఆర్ నగర్‌కు చెందిన విద్యార్థి తరుణ్, ఫిరోజ్ గూడకు చెందిన బాలుడు(17), బల్కంపేటకు చెందిన డైల్స్ కార్మికుడు ఏ.దిలీప్(21) అకస్మాత్తుగా కారుకు ఎదురుగా దూసుకొచ్చి బైకుల్ని అడ్డుపెట్టి కారును ఆపారు. 'ఎంత ధైర్యం రా నీకు.. మా బైకులనే ఓవర్ చేక్ చేస్తావా' అంటూ కారు అద్దాలను పగులగొట్టారు. కారు డ్రైవర్ బలవర్ధన్ రెడ్డి వద్దనున్న సెల్ ఫోన్ లాక్కుని ఉడాయించారు. దాడి చేసి దోపిడీ చేస్తున్న దృశ్యాలను కారులో ప్రయాణించిన ఈశ్వర్ రెడ్డి తన ఫోన్ లో రికార్డు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ద్విచక్ర వాహనాల నంబర్ ప్లేట్ ఆధారంగా నిందితులు ముగ్గురుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆభరణాల షోరూమ్‌లో చోరీ

బంజారాహిల్స్, జనవరి 13: జూబ్లీహిల్స్‌లోని ఆభరణాల షోరూమ్‌లో ఖరీదైన ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.., జూబ్లీహిల్స్ రోడ్ నం.55లోని వెగాశ్రీ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థలో నెలవారీగా ఆడిట్ నిర్వహిస్తున్న క్రమంలో రెండు ఖరీదైన పోల్కి హారాలు, రెండు బంగారు గొలుసులు, గాజులు పది తులాలకు పైగా మాయమైనట్లు తేలింది. దీంతో సీసీ ఫుటేజీని పరిశీలించగా, గత నెల 16న సంస్థలో పనిచేస్తున్న కర్ణాటక వాసి సేల్స్ ఎగ్జిక్యూటివ్ నగేష్ అనుమానాస్పదంగా కనిపించాడు. దాంతో నగేష్ కోసం చూడగా, ఈ నెల 2 నుంచి డ్యూటీకి రావడం లేదని తేలింది. తనకు చే యి విరిగిందని, అందుకే రావడం లేదని చెప్పాడు. అయితే, ఒకసారి ఆఫీసుకు రావాలని చెప్పగా పట్టించుకోకపోగా ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. దీంతో అతడిపైనే అనుమానం ఉందంటూ వెగాశ్రీ డైమండ్స్ మేనేజర్ కే.శ్రీనివాస్ రావు శనివారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం
★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

భూగర్భ జల పరిశోధన
★రెడియానిక్ స్కానర్ ద్వారా శాస్త్రీయంగా పరీక్షించి, నమ్మకంగా బోర్ పాయింట్ చూపబడును. G.విఠల్ రెడ్డి, హైదరాబాద్. సంప్ర: 9490079964, 8179113038. NT-313080

WATER PROOFING
★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319170

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్
★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, శానిటైజర్ స్ప్రే, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/-, చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-313179

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

BUSINESS OFFER
★శుభవార్త! మీ పెట్టుబడికి 5 yrs.కు డబుల్ ఇస్తాము. సెక్యూరిటీగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రత్యేక ఆఫర్ కలదు. Ph: 7842227399. NT-313086

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603. NT-2580-All

TOURS & TRAVELS

★06/01/24 - గానుగాపూర్, అకల్ కోట, కొల్హాపూర్, పండరీపూర్, తుల్జాపూర్ 5 రో॥; *21/01/24 - 8 జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు 17 రో॥; *29/02/24 - రామేశ్వరం, కన్యాకుమారి 10 రో॥, 22 యా॥. భాస్కరరావు. Ph: 9848486847. NT-313095

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

INVESTMENT
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

INSURANCE
★కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657, www.licsamrat.com NT-324484

LIC AGENCY
★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర: 7799893899. NT-319177

★Plot for Sale at Bhuvanagiri & Mahaboobnagar HMDA / YTDA / MUDA / Farm Sites. EMI & Bank Loan available. Cont: 9392333567. NT-313196

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Cheguntta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320379

★విల్లాస్ G+1తో స్విమ్మింగ్ పూల్ 1.5 Cr. & H.M.D.A. Sq.yd. 13,000/- & D.T.C.P. Sq.yd. 5,500/- & ఫామ్ ల్యాండ్ Sq.yd. 3,799/-, శాంతి. Cont: 9381489468. NT-319185

RESIDENTIAL PLOT FOR SALE
KARIMNAGAR TOWN
2250 Sq.Yards
Plot for Sale in Prime Residential Area; At, near RTC Workshop Jagityal Road
KARIMNAGAR TOWN
CONTACT
Ph: 9703544199

PLOT FOR SALE
★180 Sqr. yards Veeranna Gudem, Bontapally, Gummadidala, Sangareddy. Ph: 9652449022, 9848934911. NT-313966

★చౌటుప్పల్ గుడిమల్కాపూర్ దగ్గర DTCP లేఅవుట్‌లో 8,500/- లాంచింగ్ ఆఫర్ 5 గ్రా. గోల్డ్ ఫ్రీ, 500 Mts. from RRR, స్పాట్ రిజి॥. 9849825262. NT-319166

★యాదాద్రి నెమల X రోడ్, DTCP లాంచింగ్ ఆఫర్: 9,500/- ఫామ్ ల్యాండ్: 6,500/-. స్పాట్ రిజి॥ (క్యాష్ బ్యాక్/10 గ్రా. గోల్డ్ ఫ్రీ). 9849825262 / 6309121663. NT-319167

★Medchal Plot 133 & 233 Sq.yards, W/F, Near to Highway, Contact Ph: 9849204805. NT-313957

★మేడిపల్లి ఫుల్ డెవలప్ కాలనీలో 320 గజాల ఈస్ట్ ఫేస్ ప్లాట్, 30, 40 ఫీట్ రోడ్లతో సేల్‌కు. నో బ్రోకర్స్. Ph: 7989823219. NT-319661

★Visakhapatnam International Airport దగ్గరలో మరియు Bheemili Beach Roadలో VMRDA Plots available. Contact: 9154108593. NT-313972

LAND FOR SALE
★Shankarpally, 1 Acr. Agriculture Land for Sale at Shankarpally to Vikarabad Road, Beside Peram Group (Peram Aishwarya) & Sand stone Infra Venture R1 Zone. Contact: 9642166639. NT-314368

★ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్ దగ్గర జగదేవ్‌పూర్ రోడ్‌కి 0.4 Km.లో 30 గుంటల Land అమ్మకమునకు కలదు. 1 గుంటకి 3 లక్షల 50 వేలు. Ph: 8897542838. NT-282

COMM.FLAT FOR SALE
★Comm. Flat for Sale: MRR Apt., Back Side Venkatadri Theater, Dilsukhnagar, 1st Flr., 1129 Sft., Delux 2BHK, Lift, Car Parking, For Comm. use also. 9550615070. NT-319153

FLAT FOR SALE

★న్యూ ఇయర్ ఆఫర్... E-Bike ఫ్రీ, 1&2 BHK Flats 2 లక్షలతో బుకింగ్ చేసేవారికి మాత్రమే. యాదాద్రి టెంపుల్ దగ్గర, కమర్షియల్, లగ్జరీ సూట్ రూమ్స్, బ్యాంక్ లోన్ & EMI, Ph: 7095344396. NT-313190

సంక్రాంతి బంపర్ ఆఫర్
ఫ్రీ! ఫ్రీ! 10 గ్రా॥ గోల్డ్
ప్రతిప్లాటు బుకింగ్‌పై
గజం : రూ.4999/-
యాదాద్రి పుణ్యక్షేత్రానికి అతి సమీపంలో ఓపెన్ ప్లాట్లు కలవు
ఉత్సాహవంతులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, టెలికాలర్స్ కావలెను
జీతం + కమీషన్ + అలవెన్స్
9014297729

FLAT FOR SALE
★JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ Vedadri Towers, 2BHK Flat, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ, Nr. లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ 2BHK Flat, 980 Sft., 3rd Flr., No Lift. Ph: 9550615070. NT-314493

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-314489

★DULAPALLY, KOMPALLY: N/F, 3BHK (1539 Sft.) Flat for Sale. Newly Constructed with Pool, HUDA Layout, Ready to Occupy. 9000433290. NT-319411

HOUSE FOR SALE

★Meerpet Nr. TKR College, G+1 (2BHK) Indp. Houses for Sale. Total-2. Each in 100 Sq.yds. Rs. 85 Lakhs. Ph: 9059114455 / 9848340707. NT-313962

★Gandhinagar Fully Furnished Triplex House and Single Bedroom Portion (Second Floor) in 223 Sq. yds. (Total 5000 Sft.). 9248011156. NT-319245

★Shivanandapuri Colony, Nagaram, ECIL, G+1 2BHK, +2BHK W/f 150 yds., 2400 Sft., 1.20 Cr. N/S 175 yds., 2800 Sft., 1.40 Cr. 100% V, Ready to Occupy. Ph: 9394837211, 9676621311. NT-329

TO-LET
★అబిడ్స్ చిరాగ్-అలీ-లేన్‌లో Residential సింగిల్ రూమ్‌లు, డబుల్ రూమ్‌లు For Rent & లేడీ వంటమనిషి కావలెను & హిమాయత్ నగర్ మెయిన్ రోడ్ బిల్డింగ్ 3rd Floor 2000 Sft. for Rent. Suitable for Office / Restaurants. Ph: 7799222334 / 6304765987 / 8712366000. NT-319405

★Newly Constructed Shed 240 Sq.yds. at Shamshabad, Borewell, 3-Phase Transformer, Office Room, Toilet etc., for Godowns, Warehouses. Ph: 9432586588. NT-96201

WANTED

★JB Infra Projects Looking for Mktg. Team Leaders (M/F), GM's, AGM's & Lady Telecallers. Pref: Retd., LIC. Salary + Inc. 8522063345. NT-319013

WANTED
★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

★Wanted Marketing Team. Reputed Real Estate Company in Hyd. Best Commission, Bonanzas, Foreign Trips. Directors, General Managers, Team Leaders. Mumbai Highway, Zaheerabad, Sangareddy. 9394853247. NT-313065

★హయత్‌నగర్ మునగనూరు మా వెంచర్‌లో & సైనిక్‌పురి ఆఫీసులో వర్క్ చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్‌లు, మార్కెటర్స్ మరియు లేడీస్ హాస్టల్‌లో పని చేయుటకు వర్కర్స్ కావలెను. 9394443505, 9121606786. NT-313871

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం॥ to 40 సం॥. Cont: 9912626799. NT-319244

★జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయిన ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657. NT-324485

★Rose అనే స్వచ్ఛంద సంస్థలో TI ప్రాజెక్టులో పని చేయుటకు M&E CUM అకౌంటెంట్ కమ్ డాటా ఎంట్రీ కావలెను. శాలరీ: 16,000/-, Qly: B.Com. with కంప్యూటర్ నాలెడ్జ్. ఆసక్తి కలవారు సంప్ర: 9291478045. NT-313873

టైలర్స్ & కటింగ్ మాస్టర్స్ కావలెను
★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా ''టైలర్స్'' మరియు ''కట్టింగ్ మాస్టర్స్'' కావలెను. మంచి రేటుకు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతీ నగర్, కొత్తపేట. Ph: 9346127174 / 9393109500. NT-313956

CHANGE OF NAME
★I, BHOOPATI ANIL KUMAR, S/o. Bhoopati Laxmi Narayana, R/o. H.No. 6-10, Janardhan Nagar Colony, Aliabad (Vi), Shamirpet (M), Medchal-Malkajgiri. Changed My Daughter Name from "BHOOPATI SAYEISHA to BHOOPATI VEDASRI". NT-313973

★I, RAJYALAXMI MANDALA, W/o. Laxmi Narayana Pamu, R/o. Plot No. 8, House No. 11-37/6, Lakshmi Vallabha Nilayam, Sri Maruthi Nagar, Nagaram, Keesara Mandal, Medchal-Malkajgiri District-500 083, TS. After My Marriage, I have Changed My Name as LAKSHMI PAMU. NT-319412

★I, SYED SHAKEEL, S/o. Syed Shafi (Old Name) is Changed as SYED SHAKEEL ULLAH QUADRI, S/o. Syed Shafi Ullah Quadri (New Name) as per Aadhar. As such, I will be known by the New Name for all My future purposes. NT-Par

LOST
★I, ABDUL SHOAIB, S/o. Abdul Hameed, R/o. H.No. 19-3-201/6/E/1, Jahanuma, Achi Reddy Nagar, Hyd., Lost My Passport No. S7795890, while renovation of the house. If found, pls. Cont.: 7993901173. NT-319413

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L.: 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ట్రావెల్ బస్సులపై ఆర్టీఏ కొరడా

సిటీబ్యూరో, జనవరి 13(నమస్తే తెలంగాణ): ట్రావెల్ బస్సులపై ఆర్టీఏ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ట్రావెల్స్‌పై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ట్రావెల్ బస్సులు విరివిగా రోడ్లపైకి వచ్చాయి. ఇందులో కొన్ని అక్రమంగా నడుస్తున్నట్టు అధికారుల దృష్టికి రావడంతో వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. శుక్రవారం 115 కేసులు నమోదు కాగా, శనివారం 40 కేసులు నమోదైనట్టు అధికారులు తెలిపారు. ప్రతి ట్రావెల్ బస్సులో ఇద్దరు డ్రైవర్లు, ఫైర్ సేఫ్టీ, ఎమర్జెన్సీ ద్వారాలు తప్పనిసరిగా ఉండాల్సి ఉంటుంది. ప్రయాణికుల భద్రతను గాలికొదిలేసే ట్రావెల్స్‌పై కఠిన చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు. తొందరగా వెళ్లాలనే ఉద్దేశంతో చాలా మంది టాక్సీప్లేట్ లేని వాహనాల్లో ప్రయాణాలు చేస్తున్నారని.. అలా చేయడం వల్ల ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రభుత్వపరమై సాయం అందదని చెప్పారు.

వినియోగదారుల కమిషన్ జోక్యంతో..

నాంపల్లి కోర్టులు, జనవరి 13(నమస్తే తెలంగాణ): గుండెపోటుతో మరణించిన బాధితుడి భార్య మెంట్ల శోభారాణికి 20 లక్షలు, 25 వేల నష్ట పరిహారంతో పాటు రూ.5 వేలు లిటిగేషన్ చార్జీలు కలిపి మొత్తం డబ్బును చెల్లించాలని హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-2 జీవిత బీమా సంస్థ (ఎల్‌ఐసీ)ని ఆదేశించింది. కమిషన్ అధ్యక్షులు వక్కంటి నర్సింహా రావు, సభ్యులు జవహర్ బాబు, డి.శ్రీదేవి సమక్షంలో చేపట్టిన విచారణ అనంతరం, తీర్పును వెలువరించింది. గుండెపోటుతో సదరు వ్యక్తి మరణించినట్టు వైద్యులందించిన రిపోర్టు ఆధారంగా కమిషన్ తీర్పును ప్రకటించింది. నగరంలోని యశోద ఆసుపత్రిలో మూత్రాశయానికి సంబంధించిన వ్యాధి చికిత్స నిమిత్తం శోభారాణి భర్త చేరాడని, అనంతరం, అనారోగ్యం కారణంగా అకస్మాత్తుగా సిద్దిపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందే సమయంలో గుండెపోటు రావడంతో తన భర్త మరణించినట్టు ఆమె కమిషన్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. భర్త మరణం తర్వాత ఎల్‌ఐసీ బీమా పాలసీ కింద రూ.20 లక్షలు అందించాలని కోరినప్పటికీ సదరు సంస్థ స్పందించకపోవడంతో ఆమె కమిషన్‌ను ఆశ్రయించింది. బాధితురాలు సంబంధిత రిపోర్టులు ఇవ్వలేదని ఎల్‌ఐసీ సంస్థ పేర్కొన్నది. ఇరువైపులా వాదనలు విన్న కమిషన్ పై విధంగా తీర్పును వెల్లడించింది.

ఫోన్ పరిచయం కాస్త స్నేహమై..

బంజారాహిల్స్, జనవరి 13: జూనియర్ ఆర్టిస్టును గదిలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడటంతో పాటు దాడి చేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బంజారాహిల్స్ రోడ్ నం.2లోని ఇందిరానగర్‌లో ఉంటున్న యువతి(30) సినిమాల్లో జూనియర్ ఆర్టిస్టుగా పనిచేస్తుంది. సమీపంలోనే ఉంటున్న బత్తుల విజయ్ చందర్(35) అనే వ్యక్తితో ఫోన్ ద్వారా ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. ఇటీవల ఒంట్లో బాగాలేదంటూ మెడికల్ షాపు నుంచి టాబ్లెట్స్ తీసుకురావాలని కోరిన విజయ్‌చందర్ బాధితురాలిని గదిలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. దాంతో తీవ్ర డిప్రెషన్‌లోకి వెళ్లిన బాధిత యువతి ఇటీవల కోలుకుని తనపై లైంగిక దాడికి పాల్పడి జీవితాన్ని పాడుచేసినందున పెళ్లి చేసుకోవాలని కోరింది. అయితే, పెళ్లికి అంగీకరించకపోగా తన మీద దాడికి పాల్పడ్డాడని, అతడిపై చర్యలు తీసుకోవాలంటూ బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, విజయ్‌చందర్ మీద ఐపీసీ 417, 376 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మైనర్లకు మద్యం విక్రయం..

బంజారాహిల్స్, జనవరి 13: మైనర్లకు మద్యం విక్రయించడంతో పాటు పర్మిట్ రూమ్‌లో కూర్చుని తాగేందుకు అనుమతించిన వైన్‌షాపు నిర్వాహకులపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని గౌరీశంకర్ వైన్స్‌లో ఈనెల 12న రాత్రి పదిన్నర ప్రాంతంలో సుమారు 15 మంది యువకులు మద్యం కొనుగోలు చేసి అక్కడే పర్మిట్‌రూమ్‌లో కూర్చుని మద్యం సేవించారు. వారిలో ఇద్దరు మైనర్లు కూడా ఉన్నారు. మద్యం సేవించిన అనంతరం, వారంతా బంజారాహిల్స్ రోడ్ నం. 14లోని ఆఫ్టర్ 9 పబ్ వద్దకు వెళ్లి గొడవకు దిగారు. బౌన్సర్లతో జరిగిన గొడవల్లో కేసులు నమోదయ్యాయి. కాగా, మైనర్లను పర్మిట్‌లోకి అనుమతించడంతో పాటు వారికి మద్యం అమ్మిన గౌరీశంకర్ వైన్స్ వ్యవహారంపై పోలీసులు సీరియస్‌గా స్పందించారు. వైన్స్ నిర్వాహకులపై 36(1), (బీ, సీ) ఎక్సైజ్ యాక్ట్‌తో పాటు 77 ఆఫ్ జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బజాజ్ షోరూమ్‌లో చోరీ.. ఒకరిపై కేసు

బంజారాహిల్స్, జనవరి 13: ఫాల్ సీలింగ్‌లో రంధ్రం పెట్టి ఎలక్ట్రానిక్స్ షాపులోనికి ప్రవేశించిన దుండగుడు వస్తువులు తస్కరించిన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, టోలీచౌకి ప్రధాన రహదారిపై ఉన్న బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లోకి ఈ నెల 12న తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఫాల్ సీలింగ్‌కు రంధ్రం చేసి లోనికి ప్రవేశించాడు. షోరూమ్ నుంచి యాపిల్ ఇయర్ పాడ్స్, ఒన్ ప్లస్ ఇయర్ బడ్స్ తదితర వస్తువులను తస్కరించారు. యాజమాన్యం మరుసటిరోజు ఉదయమే వచ్చి చూడగా, ఫాల్ సీలింగ్‌లో ఏర్పడిన రంధ్రం కనిపించింది. దాంతో షోరూమ్‌లో సీసీ కెమెరాలు పరిశీలించారు. చక్కగా ముఖానికి మాస్క్ ధరించిన వ్యక్తి లోనికి వచ్చి వస్తువులను తస్కరించినట్లు తేలింది.

తాను మరణిస్తూ..

ఖైరతాబాద్, జనవరి 13: తాను మరణిస్తూ మరో నలుగురికి జీవన దానం చేసిందామె. సికింద్రాబాద్‌లోని బండ మైసమ్మనగర్‌కు చెందిన అంతారం కమలమ్మ(64) గృహిణి. ఆమెకు భర్త హనుమయ్య, కుమారులు వెంకటేశ్, నరేందర్, శోభ సంతానం. ఈ నెల 10న కమలమ్మ ఒక్కసారిగా అపస్మారక స్థితిలో పడిపోయింది. కుటుంబ సభ్యులు ముషీరాబాద్‌లోని కేర్ దవాఖానలో చేర్పించారు. చికిత్స అందిస్తున్న వైద్యులు శనివారం ఆమెను బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానంపై కౌన్సెలింగ్ ఇచ్చారు. అందుకు వారు అంగీకరించగా, కమలమ్మ శరీరం నుంచి కాలేయం, కండ్లు, మూత్రపిండాలు సేకరించారు.

నకిలీ సబ్బులు..

సైదాబాద్, జనవరి 13: మైసూర్ సాండిల్ నకిలీ సబ్బులు, టీ పౌడర్‌ను తయారు చేస్తున్న కేంద్రంపై వెస్ట్ టాస్క్‌ఫోర్స్, మలక్‌పేట పోలీసులు దాడిచేసి రూ.30 లక్షల వస్తు సామగ్రిని స్వాధీనపర్చుకున్నారు. మలక్‌పేట ఎస్‌ఐ జయంత్ తెలిపిన ప్రకారం, రాంకోఠికి చెందిన రాకేష్ జైన్(46) మహవీర్ జైన్(37)లు బావ బామర్దులు. వీరిద్దరు కలిసి మూసారం బాగ్ ప్రశాంత్ నగర్‌లో ఇంటిని అద్దెకు తీసుకొని గత కొంతకాలంలో ప్రసిద్ధి చెందిన మైసూర్ సాండిల్ నకిలీ సబ్బులు, టీ పౌడర్‌ను తయారు చేసి విక్రయిస్తున్నారు. నకిలీ సబ్బులు, టీ పౌడర్‌ను తయారుచేస్తున్నట్లు వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందటంతో వారు శుక్రవారం రాత్రి మలక్‌పేట పోలీసుల సహాయంతో దాడిచేశారు. సుమారు 30 లక్షల విలువైన 50 కార్టన్ల నకిలీ మైసూర్ సాండిల్ సబ్బులు, 50 కార్టన్ల టీ పౌడర్‌తో పాటు వివిధ కంపెనీలకు చెందిన లేబుళ్లను, మిషన్లను, వివిధ వస్తులను స్వాధీన పర్చుకున్నారు. నకిలీ వస్తువులను తయారుచేసున్న రాకేష్ జైన్, మహవీర్ జైన్‌లను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.

చైనా మాంజాలను విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, జనవరి 13: పర్యావరణానికి హాని కలిగించే చైనా మాంజాను విక్రయిస్తున్న వ్యక్తులపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. చైనా మాంజాల విక్రయాలను ప్రభుత్వం నిషేధించినా ఫిలింనగర్ వినాయక్‌నగర్ బస్తీలో అర్జున్ అనే వ్యక్తి విక్రయిస్తున్నాడని సమాచారంతో పోలీసులు శనివారం దాడులు చేసి మాంజాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై ఐపీసీ 188, 336, 15 పర్యావరణ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.